# విదేశీ పక్షులను సంరక్షించాలి


ప్లెమింగో పక్షులను పరిశీలిస్తున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులు

- **జనవిజ్ఞాన వేదిక నాయకులు**

పెంట్లవెల్లి, మే 8 : కృష్ణానది తీర ప్రాంతానికి ప్రతి ఏడాది వలస వచ్చే విదేశీ పక్షులను సంరక్షించాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు ప్రభుత్వా న్ని కోరారు. బుధవారం జనవిజ్ఞాన వేదిక డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమూద్, రమణ ఆధ్వర్యంలో మండలంలోని జటప్రోల్, మంచాలకట్ట, మల్లేశ్వరం గ్రామాల సమీపంలోని కృష్ణానది తీరలో పడి ఉన్న ప్లెమింగో పక్షుల కళేబరాలను వారు పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఏడాది ఏప్రిల్, మే, జూన్ నెలలలో ఐరోపా, ఆఫ్రికాదేశాల నుంచి ప్లెమింగో పక్షులు మనదేశానికి వలస వచ్చి తిరిగి జూలైలో తిరిగి వెళ్తాయన్నారు. కాగా ఈ ఏడాది పెంట్లవెల్లి మండలం మంచాల కట్ట, మల్లేశ్వరం నదీపరివాహక ఆవల రాయలసీమ ప్రాంతానికి 760 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారన్నారు. దీంతో గత నె లరోజుల నుంచి వచ్చిన విదేశీ పక్షు లు నదీ తీరంలో అ టూ ఇట్టూ తిరుగుతూ నది మధ్యలో ఉన్న 760 కేవి విద్యుత్ తీగలకు తగిలి మృత్యువాత పడుతున్నాయన్నారు. ప్రభు త్వం పై డైవర్ట్, బర్డ్ రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేసి అతిథి పక్షులను కాపాడాలన్నారు.

# వెల్దండ బీజేపీలో అసమ్మతి

వెల్దండ, మే 8 : వెల్దండ బీజేపీలో తగాదాలు తారాస్థాయికి చేరాయి. రెండుగ్రూపుల మధ్య అసమ్మతి రాజుకుంటుంది. బుధవారం ఆకృతి గార్డెన్‌లో దాదాపు 150 మంది బీజేపీ అసమ్మతివర్గం కార్యకర్తలు ప్రత్యేక సమావేశమయ్యారు. నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నాయకుడు రెండు వర్గాలకు తెరలేపాడని ఆరోపించారు. ఏండ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను పట్టించుకోకుండా ఉండడమే కాకుండా ఎంపీ అభ్యర్థి కలవకుండా బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసి నరేంద్ర మోదికే తమ ఓటు అని అన్నారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్‌వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, నాయకులు విజేందర్‌రెడ్డి, గ్యాస్‌శ్రీను, చిందం కృష్ణయ్య , వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌పై నమ్మకం కోల్పోయారు

- **బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగం శశిధర్‌రెడ్డి**

నాగర్‌కర్నూల్, మే 8: కాంగ్రెస్ పార్టీపై ప్రజలు నమ్మకం కోల్పోయారనిబీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నాగం శశిధర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన తెలకపల్లి మండలం గౌరారంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్‌ఎస్‌ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో కలిసి కాసేపు పనులు చేశారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కా ర్యక్రమంలో నాయకులు అర్థం రవి, ఎంపీటీసీ లక్ష్మయ్య, నా యకులు బీమయ్య, దామోదర్‌రెడ్డి, విష్ణు పాల్గొన్నారు.

**Form C-1**

**(For Candidate publish in Newspapers, TV.)**

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA, Son of Late B.R.SAVARANNA aged 57 Years, resident of H.No.1-61, Santhosh Nagar, Aalampur, Jogulamba Gadwal District, Telangana- 509152**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**12-NAGARKURNOOL (SC) Parliamentary Constituency, TELAGNANA**

I, **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl No. | Name of Court | Case No. and Dated | Status of Case(s) | Section (s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1) | Not Applicable | FIR No.90/2023, Bejjur Police Station, Kumarambheem Asifabad District | Case is under investi-gation. | U/s.188 of IPC. It is alleged that, conducted public meeting at munjampally village and violated model code of conduct. |
| 2) | Not Applicable | FIR No.221/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.188 of IPC r/w 7 RIA. It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct. |
| 3) | Not Applicable | FIR No.234/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District. | Case is under investi-gation. | U/s.395, 307, 427, 171-F, r/w 34 of IPC. It is alleged that, stopped vehicle of the complainant and damaged vehicle, snatched 25,000/- and attempted to kill. |
| 4) | Not Applicable | FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District. | Case is under investi-gation. | U/s.143, 341, 188, r/w 149 of IPC. It is alleged that, being a member of an unlawful assem-bly,conducted rally with BSP party flags beyond the permitted route. |
| 5) | Not Applicable | FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District. | Case is under investi-gation. | U/s.153-A, 295-A, 298, r/w 34 of IPC. It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language etc., and doing acts prejudicial to main-tenance of harmony. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl No. | Name of Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 2 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |
| 3 | -Not Applicable- | -Not Applicable- | -Not Applicable- |

Sd/-

**Dr.PRAVEEN KUMAR REPALLE SIVA**

# కేటీఆర్ రోడ్‌షో సక్సెస్..

- భారీగా హాజరైన జనం
- గులాబీమయమైన కల్వకుర్తి, అచ్చంపేట
- కార్యకర్తల్లో ఫుల్ జోష్ ..

కల్వకుర్తి రూరల్, మే 8 : నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన రోడ్‌షో గ్రాండ్ సక్సెస్ అయింది. బుధవారం మధ్యాహ్నం 3:20 గంటలకు కల్వకుర్తి పట్టణానికి చేరుకున్న మాజీ మంత్రి కేటీఆర్‌కు ఎంపీ అభ్యర్థి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌గౌడ్‌తో పాటు నాయకులు పలువురు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. స్టేడియంగ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌నుంచి బయటకు వచ్చిన కేటీఆర్ నాయకులకు అభివాదం చేశారు. అనంతరం అక్కడి నుంచి వాహనాల్లో నాగర్‌కర్నూల్ చౌరస్తా వరకు వచ్చి ర్యాలీ వాహనం పైకి ఎక్కారు. నాగర్‌కర్నూల్ చౌరస్తాలో కేటీఆర్‌కోసం వేచి చూస్తున్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు ఆయన అభివాదం చేస్తూ పాలమూరు చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా వరకు భారీ గులాబీ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. రోడ్లకిరువైపులా చౌరస్తాలలో భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న కేటీఆర్ రోడ్‌షోకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీఎత్తున ప్రజలు వచ్చారు. కేటీఆర్ పర్యటన, ప్రసంగం గులాబీ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని జోష్‌ను నింపింది.


గిరిజనుల నృత్యకేళి


అచ్చంపేటలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేటీఆర్


కోలాటం ఆడుతున్న చిన్నారులు


కల్వకుర్తిలో మాట్లాడుతున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ , పాల్గొన్న కేటీఆర్

**అచ్చంపేటలో..**

అచ్చంపేట, మే 8: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను నమ్మి బంగారంలాటి బాలరాజును అచ్చంపేట ప్రజలు దూరం చేసుకున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అచ్చంపేటలో బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ స్టేడియంలో హెలీప్యాడ్ వద్ద ఆయనకు గువ్వల బాలరాజు, పార్టీ పార్లమెంట్ ఇన్‌ఛార్జి రంగినేని అభిలాశ్‌రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు వెంట రాగా ఎన్టీఆర్ స్టేడియం నుంచి ప్రభుత్వ దవాఖాన వరకు కేటీఆర్ రోడ్ షో జరిగింది. రోడ్‌షోకు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి మహిళలు, రైతులు, యువత భారీగా తరలి రావడంతో అచ్చంపేట పట్టణం గులాబీ మయమైంది. రోడ్ షోకు ఊహించినదాని కన్నా అధిక సంఖ్యలో జనం రావడంతో గువ్వల బాలరాజును కేటీఆర్ అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్, జెడ్పీటీసీ రాంబాబు, సీపీసీఎస్ చైర్మన్లు నర్సయ్యయాదవ్, భూపాల్‌రావు, ఆనంద్‌రెడ్డి, రాజిరెడ్డి, కౌన్సిలర్లు రమేశ్‌రావు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి మాదిరిగా అబద్ధపు హామీలివ్వను

- **మీ గొంతుకగా పార్లమెంట్‌లో ఉంటా**
- **బీజేపీ దుర్మార్గమైన పార్టీ**
- **నడిగడ్డ బిడ్డనైన నన్ను ఆశీర్వదించండి**
- **మాదిగల ఆత్మగౌరవసభలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్**

కల్వకుర్తి, మే 8 : రేవంత్‌రెడ్డి మాదిరిగా ఓట్ల కోసం అబద్ధపు హామీలు ఇవ్వనని, ఆఖరి రక్తబొట్టు వరకు నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని బీఆర్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఉద్ఘాటించారు. బుధవారం కల్వకుర్తిలోని ఓప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మగౌరవ సభకు హాజరై మాట్లాడారు. మాదిగల ఆత్మగౌరవ సభ ఏ కులానికి వ్యతిరేకం కాదని, మాదిగలు రాజకీయంగా చైతన్యవంతులై రాజ్యాధికారాన్ని సాధించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నడిగడ్డ బిడ్డపైన తనను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపిస్తే పేద ప్రజల గొంతుకగా ఉంటానని హామీ ఇచ్చారు. రాజకీయాల్లోకి రాక ముందు లక్షలాది పేదవిద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికి గురుకులాల కార్యదర్శిగా అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చానని తెలిపారు. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించిన విషయాలను ఆర్‌ఎస్‌పీ గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలను ఇచ్చి ఎన్నికలయ్యాక వాటిని విస్మరించిందని దుయ్యబట్టారు.రూ.2లక్షల రుణమాఫీ ఎన్నికల హామీగా మిగిలిపోయిందని మండిపడ్డారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఐపీఎస్ ఉద్యోగాన్ని వదిలి మహనీయుల బాటలో నడిచేందుకు రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. బీజేపీ దుర్మార్గమైన పార్టీ అని, ఆ పార్టీకి ఎవ్వరు ఓటు వేయవద్దని కోరారు. స్థానికేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి గతంలో ఎంపీగా రెండు సార్లు గెలిచి ఈ ప్రాం తానికి చేసిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. దోపిడి పాలన పోవాలంటే బీఆర్‌ఎస్ కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక నాయకులు విజయ్, గోవర్ధన్, గాయకుడు గద్దె రాంనర్సయ్య, ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాదిగల ఆత్మగౌరవ సభలో మాట్లాడుతున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

# హామీలన్నీ అమలు చేయాలి

- ***లేకపోతే తిరుగుబాటు తప్పదు..***
- ***మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్***
- ***బీఆర్‌ఎస్‌లో చేరిన అజిలాపూర్, కొట్ర కాంగ్రెస్ కార్యకర్తలు***


అజిలాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు రమేశ్‌గౌడ్ సహా 50మంది కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జైపాల్‌యాదవ్

వెల్దండ, మే 8 : హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు తప్పదని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హెచ్చరించారు. బుధవారం వెల్దండ మండలం అజిలాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు సిద్ధగోని రమేశ్‌గౌడ్ సహా 50మంది కార్యకర్తలు, చారకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దిరాజు, కొట్రకు చెందిన బూత్కూరి మహేశ్, కొప్పు సాయికుమార్ కారెక్కారు. ఈ సందర్భంగా వారికి జైపాల్‌యాదవ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోసం చేసి గద్దెనెక్కిన సర్కారు తీరును ప్రజలు గమనించి చీకొడుతున్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. హామీలు అమలు చేయకుంటే ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ విజితారెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్‌కుమార్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, చల్లా మధుసూదన్‌రెడ్డి, ఎడ్మ వెంకట్‌రెడ్డి, యాదగిరి, మల్లేశ్, శ్రీను, ప్రభాకర్, ప్రసాద్, మందిరం మల్లేశ్, ఎంఎస్‌గౌడ్, ఆర్కే గౌడ్, కొండల్‌యాదవ్, ప్రవీణ్ ఉన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- **ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి**


మాట్లాతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

తిమ్మాజిపేట, మే 8 : పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆరుగ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి భరోసా ఇచ్చారు. బుధవారం ఆవంచలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఎన్నికల తర్వాత ఆరుగ్యారెంటీల అమలు బాధ్యత తాను తీసుకుంటానని మల్లురవి అన్నారు.

## రక్తదానానికి యువత ముందుకు రావాలి

నాగర్‌కర్నూల్, మే 8: రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలో రెడ్‌క్రాస్ భవన సముదాయంలో రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ఫౌండర్ హెన్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దవాఖానలోని బ్లడ్ బ్యాంక్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో రమేశ్‌రెడ్డి, రాధాకృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్‌షోకు తరలిన గులాబీశ్రేణులు

బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ మద్దతుగా కల్వకుర్తి, అచ్చంపేటలో నిర్వహించిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆ ర్ రోడ్‌షోకు బీఆర్‌ఎస్ మండల అ ధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో గులాబీశ్రేణులు తరలివెళ్లారు. మండలంలోని చారకొండ. వంగూరునుంచి కేటీఆర్ రోడ్‌షోకు గణేశ్‌రావు ఆధ్వర్యంలో శ్రేణులు పెద్దెత్తునా తరలివెళ్లారు. లింగాల నుంచి విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి, బీఆర్‌ఎస్ తిరుపతయ్య, మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య తదితరులు ఉన్నారు.బల్మూరు నుంచి సింగిల్ విండో చైర్మన్ నర్సయ్య, వెంకటయ్య, కరుణాకర్‌రావు, ఎంపీటీసీలు అంకులయ్య తదితరులు తరలివెళ్లారు. ఉప్పునుంతల మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాలు బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. గోపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ భూపాల్ రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు వెళ్లారు.

*— నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ*


ట్రాక్టర్‌లో తరలివస్తున్న జనం, అభిమానులు

## పోలింగ్‌కేంద్రాల్లో వసతులు సరిచూసుకోవాలి

**రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్**

నాగర్‌కర్నూల్, మే 8: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను సరిచూసుకోవాలని పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలింగ్ సన్నద్ధతపై అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, డీఎంహెచ్‌వో, విద్యుత్ శాఖ ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ, డీఈవో, డీపీవో, డీడబ్ల్యూవో, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన నిర్వహించే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి 12వ తేదీన ఎన్నికల సామగ్రి అందించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కరోజు ముందుగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల ద్వారా పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు, సిబ్బందికి సామగ్రిని అందించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందు కు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్‌కేంద్రంలో వసతులు ఉండేలా చూడాలని డీపీవోను ఆదేశించారు.

## ఈదురు గాలులతో నేలరాలిన మామిడి

లింగాల, మే 8: మండలంలో అకాలవర్షం మామిడి రైతులకు తీరని నష్టం మిగిల్చింది. అంబట్‌పల్లి తదితర గ్రామాల్లో బుధవారం తెల్లవారు జామున వర్షానికి మామిడికాయలు నేలరాలాయి. అంబట్‌పల్లికి చెందిన కౌలు రైతు వెంకట య్య మాట్లాడుతూ 10ఎకరాల మామిడితోటలో ఈదురు గాలులతో కాయలన్నీ నేలరాలడంతో పెట్టిన పెట్టుబడి రాలేదని ఆందోళన వ్యక్తంచేశాడు.నేలరాలిని మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఎన్నికలను బహిష్కరిస్తాం

**బక్కలింగాయపల్లి గ్రామస్తులు**

అచ్చంపేట, మే 8: పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరిస్తామని అచ్చంపేట మండలం బక్కలింగాయపల్లి గ్రామస్తులు ప్రకటించారు. బుధవారం గ్రామంలో సమావేశంలో వారు మాట్లాడుతూ మొత్తం 146 కుటుంబాలు ఉన్నాయని అందరూ వ్యవసాయాన్ని నమ్ముకొని బతుకుతున్నామన్నారు. సర్వేనెంబర్లు115, 117, 118, 120, 122,123,127లలో మొత్తం 1,040 ఎకరాల వ్యవసాయ పొలం ఉందన్నారు. అందులో దాదాపు 20 మం ది రైతులకు మాత్రమే కొత్త పట్టా పా సు పుస్తకాలు వచ్చాయని అధికారు ల నిర్లక్ష్యంతో దాదాపు 200 మంది రైతులకు నేటి వరకు పాసు పుస్తకాలు రాలేదన్నారు. పట్టా పాసుబుక్కుల కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో ఎన్నికలు బహిష్కరించాలని నిర్ణయించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించినా అప్పటి ఆర్డీవో పాండునాయక్, డీఎస్పీ కృష్ణకిషోర్ ఇతర అధికారులు గ్రామానికి వచ్చి ఎన్నికలు ముగిసిన వెం టనే అందరికీ కొత్తపాసు పుస్తకాలు అందజేస్తామని హామీ ఇ వ్వడంతో ఉపసంహరించుకున్నా మన్నారు. రేపటి నుంచి అధికారులకు నిర్ణయాన్ని వివరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు నాగేశ్, చంద్రు, లచ్యా, పంచు, రాము, రాజ్‌కుమార్, లక్‌పతి, బిచ్చు, రేడ్యా,రతన్, లచ్చిరాం, హన్మ, బాలు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**డాక్యుమెంట్ పోయినది**

చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు తండ్రి కాంతిరావ చారి, వృత్తి: లెక్చరర్ , వయస్సు 59 సం॥లు, ఇం.నెం. 3-5-144/ఎ/3, కుమ్మరివాడి వీధి, మహబూబ్ నగర్ టౌన్ & జిల్లా, నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ నంబర్ 7330/2006, ప్లాట్ నెం. 105, సర్వే నెం.54/ఎ గల డాక్యుమెంట్‌ను జిరాక్స్ తీయించుకొని వన్‌టౌన్ రోడ్ నుండి కుమ్మరివాడి వీధిలోని మా ఇంటికి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికినచో క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

**9985700101**

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794